# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



### ❖ కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంటు కష్టాలే..

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 28 : నాకు ఏడెకరాల వ్యవసాయ భూమి ఉంది. పత్తి, పసుపు సాగు చేస్తున్నా. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల బాధలు తీరినయ్. ఐదేళ్లుగా కరెంటు కష్టాలేలవు. రైతులకు మూడుగంటల కరెంటు సరిపోతుందని కాంగ్రెసోళ్లు అంటున్నారు. వ్యవసాయంపై వారికి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. మూడు గంటల కరెంట్‌తో ఒక్క మడి కూడా తడ్వది. 10 హెచ్‌పీ మోటార్లను రైతులు భరించలేరు. భారం పడుతుంది. అధిక లోడ్‌తో ట్రాన్స్‌పార్మర్లు కాలిపోతాయ్. 24 గంటల కరెంట్ వల్ల ఎవరికి అనుకూలించిన సమయంలో వాళ్లు వినియోగించుకుంటారు. **- జాదవ్ దేవిచంద్, జయరాం తండా**





### ❖ ధరణి ఎత్తేస్తే దళారులదే రాజ్యం..

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 28 : ధరణి తీసివేస్తే భూ రికార్డులు ఆగమైతయ్. భూముల రికార్డుల క్రమబద్ధీకరణలో భాగంగా సీఎం కేసీఆర్ రైతుల మేలు కోసం ధరణి ఏర్పాటు చేసి, భద్రంగా ఉంచారు. ధరణి తీసివేస్తే మళ్లా దళారులు వస్తారు. రైతులకు ఇబ్బందులు మొదలైతయ్. సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్‌తో దళారీ వ్యవస్థ పూర్తిగా కనుమరుగైంది. గతంలో రైతుల వారసత్వ పట్టాలు మార్చాలంటే దళారులను ఆశ్రయించి, కొంత డబ్బు ముట్టజెప్పాల్సి వచ్చేది. ఆ తర్వాత అధికారుల దగ్గరికి వెళ్లి, వారికి కూడా కొంత ముట్టజెప్పితే రైతు సమస్య పరిశీలించేవారు. కానీ ధరణి వచ్చాక రైతుల సమస్యలు తీరాయి. బీఆర్‌ఎస్‌కే నా ఓటు వేస్తాను. వీళ్లు ఉంటేనే ధరణి ఉంటది. భూములు భద్రంగా ఉంటయ్.

**- చవాన్ ఉత్తమ్, రైతు, జయరాం తండా**

### ❖ భూ రికార్డులు భద్రంగా ఉంటున్నయ్..



నిర్మల్ టౌన్, నవంబర్ 28 : తెలంగాణ సర్కారు ధరణి తీసుకురావడంతో రైతులకు సంబంధించిన భూ రికార్డులు భద్రంగా ఉంటున్నయ్. గతంలో భూ రికార్డులు కాగితాలపై ఉండడం వల్ల రెవెన్యూ అధికారులు మార్చేందుకు వీలుంటుండే. ఇప్పుడు భూయజమాని సంతకం లేనిదే భూ మార్పిడికి అస్కారం లేకుండాపోవడంతో రైతులకు పూర్తిగా భరోసా ఏర్పడింది. గతంలో భూ రికార్డులు సర్వేనంబర్ ఆధాంగా ఏరియాల వారీగా ఉండేది. ఇప్పుడు ధరణిలో ఒకేచోట అన్ని రికార్డులు ఉండడం వల్ల రైతులకు ఇబ్బందులు పోయినయ్. **- బొంతల మారుతి, ఓలా**

### ❖ మళ్లీ బతుకులు ఆగం చేసుకోం..



నిర్మల్ టౌన్, నవంబర్ 28 : కాంగ్రెస్ హయాంలో రైతు బతుకు ఎట్లా ఉండెనో మాకు తెలుసు. కరెంటు ఉంటే నీళ్లు ఉండకపోవు. నీళ్లు ఉంటే కరెంటు ఉండకపోవు. ఇప్పుడు గా పరిస్థితి లేదు. కేసీఆర్ సర్కారు మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించి కొత్త చెక్‌డ్యాంలు నిర్మించడంతో భూ గర్భజలాలు పెరిగినయ్. 24 గంటల కరెంటుతో పంటకు కావాల్సినంత నీటి పారుకం పారుతుంది. మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. గీ కాంగ్రెసోళ్లు మళ్లా మూడు గంటల కరెంటు చాలాని చెప్పినంకా వాళ్లకు మేము ఎట్లా ఓట్లు వేస్తాం. **- రవి, రైతు, నిర్మల్ మండలం**

### ❖ కరెంటియ్యక గోస పెట్టిన్రు..



సారంగాపూర్, నవంబర్ 28 : వామ్మో కాంగ్రెసోళ్లంటేనే కష్టాలు పెట్టెటోళ్లు. అప్పట్లో సక్కంగ కరెంటియ్యక యమగోస పెట్టిన్రు. కేసీఆర్ వచ్చినంక కరెంటు కష్టాలన్నీ పోయినయ్. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుండు. ఆయనిచ్చే కరెంటే మాకు కావాలి. ఆయన గురించి కాంగ్రెసోళ్లు ఎన్ని మాటలు చెప్పినా వినే పరిస్థితి లేదు. వాళ్ల వల్ల నేనెంత గోసపడ్డానో నాకు బాగా తెలుసు. రాత్రిపూట కరెంటిస్తే చీకట్లనే మూడు కిలోమీటర్ల దూరంల ఉన్న చెనుకు చెరుకునేవాళ్లం. కేసీఆర్ వచ్చినంక బాధలన్నీ పోయినయ్. ఇప్పుడు పగటిపూటనే పోతున్నా. ఇన్ని రోజులు కాంగ్రెసోళ్లతో పడ్డ కష్టాలు మళ్లా రావొద్దు. నేను కారుగుర్తుకు ఓటేస్తా. **- డోలు నవీన్, రైతు, స్వర్ణ**

### ❖ కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేది లేదు



సారంగాపూర్, నవంబర్ 28 : ధరణిని రద్దు చేసి మరోటి తెస్తాం. మూడు గంటల కరెంటు ఇస్తమంటూ అధికారంలోకి రాక ముందే కాంగ్రెసోళ్లు భయపెడుతున్రు. తొమ్మిదేండ్ల నుంచి వ్యవసాయానికి మంచిగా 24 గంటల ఉచిత కరెంటు వస్తుంది. ధరణి వల్ల రిజిస్ట్రేషన్లు త్వరగా అవుతున్నయ్. గతంలో ఆర్‌వోఆర్ కోసం పట్వారీలు, కార్యాయాలయాల చుట్టూ తిరిగేవాళ్లం. ధరణి ఆర్వోఆర్ చేసేందుకు వేలకువేలు డబ్బు ఖర్చయ్యేది. ధరణి వచ్చినంక రైతుల భూములకు భద్రత ఏర్పడింది. సీఎం కేసీఆర్ సార్ ధరణిని పెట్టి, మంచి పని చేసిన్రు. పొరపాటున కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావద్దు. **- రాథోడ్ మితిన్, సేవానగర్**

# రైతాంగానికి నష్టం

## కరెంటియ్యక కంటిమీద కునుకులేకుండా చేసిన్రు

- పాస్‌బుక్కులు ఇయ్యక హక్కుల్లేకుండా చేసిన్రు
- చాలా మంది ఆత్మహత్యలు చేసుకున్నరు
- బీఆర్‌ఎస్‌తోనే అన్ని విధాలా అభివృద్ధి అని స్పష్టం చేస్తున్న రైతులు

***'ధరణి పోర్టల్‌ను తీసివేస్తామని.., 3 గంటల కరెంటే ఇస్తామని.., 10 హెచ్‌పీ మోటర్లు వాడుకోవాని కాంగ్రెసోళ్లు చేస్తున్న ప్రకటనలతో రైతుకు తీరని నష్టం కలుగుతది. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు లేక కంటిమీద కునుకులేకుండా చేసిన్రు. రైతులకు పాస్‌బుక్‌లు ఇవ్వకపోవడంతో హక్కులు పొందలేదు. సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ ఏర్పాటు చేసి రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించారు. 24 గంటల ఉచిత కరెంట్ అందించి, రైతులను ఆదుకుంటున్నరు. కాంగ్రెసోళ్లు చెబుతున్న మాటలతో రైతు భూమి హక్కులు కోల్పోతాడు. కరెంట్ ఉండది. పంటలు ఎండిపోతయ్. అన్ని విధాలా రైతాంగానికి నష్టం వాటిల్లుతుంది..' అని అన్నదాతలు అంటున్నారు.***

### ❖ కరెంటు కష్టాలు తెల్వనోళ్లు గట్లనే మాట్లాడ్తరు..



సోన్, నవంబర్ 28 : కరెంటు కష్టాలు తెల్వనోళ్లు గట్లనే మాట్లాడుతరు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 7 గంటల కరెంటు ఇవ్వని ఆ నేతలు, ఇప్పుడు 3 గంటల కరెంటు చాలని రైతులను కించపరిచేలా మాట్లాడడం సిగ్గుచేటు. 24 గంటల కరెంటు ఇవ్వడం వల్లనే పంట పొలాలకు నీళ్లు మళ్లించుకొని బాగా పండించుకుంటున్నం. రైతు బతుకు బాగుపడ్డది. దీన్ని జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ నాయకులు కరెంటుపై ఏవేవో మాటాలు మాట్లాడుతూ రైతులను మోసం చేసేందుకు కుట్ర పన్నుతున్నారు. **- దాసరి చిన్న రాజేశ్వర్, సోన్**



### ❖ అప్పడు కరెంట్ వచ్చిందంటే రికార్డు..

మామడ, నవంబర్ 28 : సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత కరెంట్ కష్టాలు పూర్తిగా తొలగిపోయినయ్. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేరుకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పి, అరకొరగా అర్ధరాత్రి కరెంట్ ఇచ్చేవారు. రైతులు తమ పొలాల్లో మోటర్లు పెట్టేందుకు వెళ్లి కరెంటు షాక్‌తో చనిపోయిన సందర్భాలున్నాయి. కానీ, తెలంగాణ ప్రభుత్వం 24 గంటలు ఉచితంగా విద్యుత్ అందిస్తుండడంతో రైతులు సంబురంగా పంటలు సాగు చేసుకుంటున్నారు. అప్పట్లో కరెంట్ రావడం రికార్డు అయితే.. ఇప్పటో కరెంట్ పోవడం రికార్డు. ముందు చూపుతో నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందిస్తున్న సీఎం కేసీఆర్‌ను రైతులు ఎప్పటికీ మరువరు.

**- సిలివేరి అశోక్, రైతు, పొన్కల్**



### ❖ 24 గంటల కరెంట్ కావాలి..

మామడ, నవంబర్ 28 : సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు 24గంటల కరెంట్ అందుతున్నది. దీంతో రైతులు ఏ ఇబ్బందుల్లేకుండా వ్యవసాయం చేసుకుంటున్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఏడు గంటలు కరెంట్ అని చెప్పి మూడు గంటలు కూడా సక్రమంగా ఇయ్యలే. పంటలు ఎండిపోయేవి. లో ఓల్టేజీతో మోటర్లు కాలిపోయేవి. కరెంట్ కోసం రాత్రుళ్లు పొలాల వద్ద పండుకున్న రోజులున్నయ్. కానీ ఇప్పుడు ఆ బాధ పోయి ఉదయం పూటనే మోటర్లు పెట్టుకొని పనులు చేసుకుంటున్నం. ఇప్పుడు కాంగెరసోళుల 3 గంటల కరెంట్ సరిపోతదని మాట్లాడుతున్నరు. అందుకు మాకు వద్దు, 24గంటల కరెంటే కావాలి.

**- అబ్బాడి మహేందర్,రైతు,కమల్‌కోట్**



### ❖ భరోసా లేకుండా చేసే కుట్ర..

దిలావర్‌పూర్, నవంబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు గుంటెడు భూమి ఉన్నా అది మా పేరునే ఉంటదనే నమ్మకం ఏర్పడింది. ధరణి పోర్టల్ భరోసా ఇచ్చింది. కానీ, కాంగ్రెస్ పార్టీ ధరణీ పోర్టల్ తీసి, పాత రాజకార్ల మాదిరిగా పట్వారీ పటేల్ వ్యవస్థను తీసుకవచ్చి కౌలుభూమి చేసుకునే యాజమానికి కూడా పట్టదారు పాస్‌పుస్తకంలో పేరు చెర్చుస్తామని అంటున్నారు. ఇదేక్కడి పద్ధతి. మా భూములను కాంగ్రెస్ పార్టీ లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నది. పాత పెత్తందారి వ్యవస్థను తీసుక వచ్చి రైతుల భూములను భరోసాలేకుండా చేయాలని చూస్తున్నది. అందినకాడికి అందుకునేందుకు కుట్ర చేస్తున్నది. వాళ్లను ఎవరూ నమ్మే పరిస్థితి లేదు.

**- ముత్యం రెడ్డి, రైతు, దిలావర్‌పూర్**